తహసీల్దార్‌గా గిరిబాబు బాధ్యతల స్వీకరణ

వెంకటాపూర్, జనవరి 6 : స్థానిక తహసీల్దార్‌గా గిరిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సదానందం డిసెంబర్ 31న ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో తాడ్వాయి తహసీల్దార్ గిరిబాబు బదిలీపై మండలానికి వచ్చారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కన్నాయిగూడెం, జనవరి 6 : గుర్తు తెలియని వాహనం ఢీకొని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన కుంచర్ల పోతురాజు (40) రాత్రి మృతిచెందాడు. సోమవారం పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో కన్నాయిగూడెం గ్రామానికి చెందిన పోతురాజుగా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య దుర్గ ఫిర్యాదు మేరకు ఏటూరునాగారం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

మొగుళ్లపల్లి, జనవరి 6 : వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య ఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రంగాపురం గ్రామానికి చెందిన ఆకుతోట కళ్యాణి(30) అనారోగ్యంతో బాధపడుతున్నది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి పుల్ల నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

రుద్రారంలో యువకుడు..

మల్హర్, జనవరి 6 : మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కంబాల సాయికుమార్ (23) ఆత్మహత్య చేసుకున్నట్లు కొయ్యూరు ఎస్సై నరేశ్ తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న సాయికుమార్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. సక్రమంగా పని దొరకకపోవడంతో మరింత బానిసై జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని వంద పడకల దవాఖానకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఆర్థిక అక్షరాస్యతతో పేదరిక నిర్మూలన సాధ్యం

కృష్ణకాలనీ, జనవరి 6 : సంక్షేమ పథకాలపై అవగాహన ఉన్నప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో సోమవారం పేదరిక నిర్మూలనపై సుభాష్ కాలనీ మండల సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళల ఆర్థిక స్వేచ్ఛ కోసం పథకాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జీ ప్రియాంక, డీఆర్‌డీఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోవిందరావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు నారాయణ, సోమయ్య, ఏపీఎం రతన్‌సింగ్, సీసీలు విజయలక్ష్మి, సంతోష్, అమరేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.

NTW-7708

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

వెంకటాపురం (నూ) : డీటీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

టేకుమట్ల : రోడ్డుపై ధర్నా చేస్తున్న నేతలు

చిట్యాల: రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- రైతు భరోసా కింద రూ.15వేలు ఇవ్వాలి
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల ధర్నా
- భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు

భూపాలపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు

ములుగు, జనవరి 6 (నమస్తేతెలంగాణ)/ వెంకటాపురం (నూగూరు)/ గణపురం/ చిట్యాల/ మొగుళ్లపల్లి/ భూపాలపల్లి రూరల్/ టేకుమట్ల, జనవరి 6 : రైతు భరోసా పథకం కింద రూ.15వేలు ఇస్తామని మాట తప్పుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆయా జిల్లాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12వేలు అంటూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రాష్ట్రం మరింత వెనుకబడి పోయిందన్నారు. దగా కోర్ కాంగ్రెస్‌ను గ్రామాల్లో నిలదీయాలన్నారు. రైతు భరోసాపై మాట తప్పిన ముఖ్యమంత్రి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి భిక్షపతి, సానికొమ్ము రమేశ్, మల్క రమేశ్, దుర్గం రమణయ్య, ఎట్టి జగధీశ్, గొర్రె సమ్మయ్య, సునీల్, తుమ్మ మల్లారెడ్డి, నాజర్‌ఖాన్, ఇరుప విజయ, స్వరూప, చెన్న విజయకుమార్, ఆకులతోట చంద్రమౌళి, గండి కుమార్, పోరిక విజయ రాంనాయక్, బైకాని సాగర్, మ్యాదరి రమణయ్య, ఇందారపు లాలయ్య, గరిగె రఘు, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్, అనిల్, ఊట్ల మోహన్, మహ్మద్ ఖాసీం, అన్న తిరుపతి పాల్గొన్నారు. వెంకటాపురం (నూ) మండలకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ మహేందర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు వెల్పూరి లక్ష్మీనారాయణ, చిడెం రవి, శంకరమూర్తి, శివాజీ, వివేక్, నెహ్రూ, నారాయణమ్మ, జానకమ్మ, ఆదిలక్ష్మి, శివకృష్ణ, సాయి పాల్గొన్నారు. గణపురం మండలకేంద్రంలో పారీ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి శ్రేణులు ధర్నా చేపట్టాయి. భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలసాని లక్ష్మీనర్సింహారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, తోట మానసా శ్రీనివాస్, పెంచాల రవీందర్, కట్ల ప్రశాంతీ శంకరయ్య, పోతుల ఆగమ్మ, రామంచ భద్రయ్య, మాజీ ఎంపీటీసీలు మంద అశోక్‌రెడ్డి, దాసరి రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, వైనాల వెంకటేశ్, ఆకుల రాజేకుమార్, గాదె శేఖర్, ఎలబోయిన భద్రయ్య, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, పేరాల దేవేందర్‌రావు, జనయ్య, ఈర్ల సారయ్య, మార్త శ్రీను, అమరాజు తిరుపతి, పబ్బు రాము, ఆకుదారి పూర్ణ చందర్, జలిగపు రవి, ఆకుల తిరుపతి, పొనగంటి విజయ, కొడారి ఓదెలు, మోటం సింహాచలం, యూత్ నాయకులు భరత్ రెడ్డి, గాజర్ల రాజు, వాజీద్, సాయిరాం, విష్ణు, హఫీజ్, ఇమ్రాన్ పాల్గొన్నారు. చిట్యాల మండలకేంద్రంలో నిర్వహించిన ధర్నాలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్‌రావు, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, నాయకులు చింతల రమేశ్, కాట్రేవుల కుమార్, పిట్ట సురేశ్, తొట్ల ఐలయ్య, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, ఏలేటి రాజు, రమణాచారి, క్యాతం రమేశ్, వీణవంక శ్రీదేవి పాల్గొన్నారు. మొగుళ్లపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేశ్, మాజీ ప్రజాప్రతినిధులు నైనకంటి ప్రభాకర్‌రెడ్డి, దానవేని రాములు, నరహరి వెంకటరెడ్డి, నాయకులు గడ్డం రాజుగౌడ్, ఆరెల్లి రమేశ్, కత్తి రాజు, లక్ష్మణ్, వీరన్న, ముడుపు రవీందర్, రమేశ్, చెక్క శ్రీధర్, జక్కుల రమేశ్‌యాదవ్, రామ్‌రెడ్డి, గడ్డం రమేశ్‌గౌడ్, సప్పిడి సంపత్, భైరవని లవయ్య, నరేడ్ల రాజు, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ వేషాల రాజు పటేల్ పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పట్టణ బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. కలెక్టర్ రాహుల్ శర్మ వాహనం లోనికి వెళ్లకుండా బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, వైస్ చైర్మన్ గండ్ర హరిశ్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్లు మంజంపల్లి మురళీధర్, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. టేకుమట్ల మండలకేంద్రంలో నిర్వహించిన ధర్నాలో పార్టీ మండల అధ్యక్షుడు రవి, కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, నాయకులు పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, ఐలయ్య, బండెల నరేశ్, ఆది రఘు, వరదాచారి, నేరేళ్ల శ్రీను, మహేశ్, అక్రమ్, శంకర్, లింగారెడ్డి, శ్రీను, స్వామి ఎల్లస్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గణపురం : మండలకేంద్రంలో రోడ్డుపై ధర్నా చేస్తున్న పార్టీ శ్రేణులు

మొగుళ్లపల్లి : రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న నేతలు

సమస్యలకు పరిష్కారం చూపండి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జనవరి 6 : ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద 36 వినతి పత్రాలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జనవరి 6 : బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బాల కార్మికుల విముక్తి కోసం ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్‌ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఎంవో లక్ష్మణ్, డీసీపీవో వెంకటస్వామి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌డీ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సీడబ్ల్యూసీ మెంబర్ దామోదర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 16 మంది నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. బాధితుల ఫిర్యాదుల పై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. అలాగే ఎస్పీ కిరణ్‌ఖరే ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్‌రెడ్డి, నారాయణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

గోవిందరావుపేట, జనవరి 6 : చల్వాయి గ్రామంలో నేడు నిర్వహించే మెగా జాబ్ మేళాను జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర పిలుపునిచ్చారు. సోమవారం అదనపు కలెక్టర్ సంపత్‌రావుతో కలిసి జాబ్ మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. 50 ప్రైవేట్ కంపెనీలు వివిధ విభాగాల్లో ఉద్యోగాల కల్పన చేపడుతున్నట్లు చెప్పారు. శిక్షణతో పాటు ఉద్యోగాలు పొందేందుకు నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట డీపీఎం సతీశ్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, డీపీఆర్వో రఫిక్ ఉన్నారు.

యాసంగి సాగుకు లక్నవరం నీటి విడుదల

గోవిందరావుపేట, జనవరి 6 : యాసంగి సాగుకు లక్నవరం సరస్సు నీటిని విడుదల చేసినట్లు ఐబీ డీఈ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తైబంది తీర్మానం ప్రకారం నర్సింహుల కాల్వ ద్వారా 3,053 ఎకరాలకు, శ్రీరాంపతి కాల్వ ద్వారా 1,100ఎకరాలకు నీటిని అందించనున్నట్లు తెలిపారు. తీర్మానానికి విరుద్ధతగా కాల్వలపై అక్రమంగా మోటర్లతో సాగు చేస్తే కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. వచ్చే వేసవి దృష్ట్యా రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు స్రవంతి ఎంపిక

గోవిందరావుపేట, జనవరి 6 : సౌత్ జోన్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలకు మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామానికి చెందిన ముక్తోత్ స్రవంతి ఎంపికయ్యారు. నేటి నుంచి ఈ నెల 11 వరకు చెన్నైలోని జెస్సి యార్ యూనివర్సిటీ చెంగల్ పట్టులో నిర్వహించే పోటీలకు కేయూ నుంచి స్రవంతి ఎంపిక కావడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

వెంకటాపురం(నూగూరు), జనవరి 6 : మండలంలోని ఉప్పేడు గొల్లగూడెంలో ఆదివారం రాత్రి దొడ్డిలో ఉన్న గొర్రెలపై కుక్కలు దాడి చేయగా 20 గొర్రెలు మృతి చెందాయి. బాధితుడు నన్నెబోయిన తిరుపతి కథనం ప్రకారం.. ఆదివారం గొర్రెలను మేపుకొని వచ్చిన అనంతరం దొడ్లోకి తోలినట్లు చెప్పాడు. రాత్రి కుక్కలు దాడి చేయడంతో 20 గొర్రెలు చనిపోయాయన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

రేగొండ/ టేకుమట్ల, జనవరి 6 : రేగొండ, టేకుమట్ల మండలాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రేగొండ మండలం దమ్మన్నపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పొలాలకు వెళ్లే రహదారి పనులకు డీఎంఎఫ్‌టీ నిధులు రూ.50 లక్షలతో శంకుస్థాపన చేశారు. టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట, ఆరెపల్లి, వెల్లంపల్లి, ఎంపేడు, వెలిశాలలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, టేకుమట్ల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో 30 మందికి కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల ఆదినేత నాయినేని సంపత్‌రావు, డాక్టర్ అప్పల సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, టేకుమట్ల తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, ఆర్ఐ సంతోష్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీదేవరలకు విడిది సత్రాలు నిర్మించాలి

ములుగురూరల్, జనవరి 6 : ఆదివాసీ నాయకపోడు ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవరలకు ప్రభుత్వం విడిది సత్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సంఘం నాయకులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ నాయకపోడుల మేడారానికి వస్తారని, మినీ జాతరకు సత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట గట్టమ్మ పూజారులు కొత్త సదయ్య, మొగిలి, రాజు, లక్ష్మయ్య ఉన్నారు. అలాగే మల్లంపల్లి జీపీ స్థలం కబ్జాకు గురైందని, దానిని మండల కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీకి రెండు ఎకరాల స్థలం ఉందని, అందులో 16 గుంటల భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. ఈ విషయంలో కోర్టులో గ్రామస్తుల తరుపున కేసు వేయగా గ్రామపంచాయతీకే స్థలం చెందుతుందని తీర్పు వెలువరించిందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం స్థలాన్ని తిరిగి జీపీకి కేటాయించేలా చూడాలని వారు కోరారు. మొర్రి రాజు, చీదర సంతోశ్, వనమ శ్రీనివాస్, రాజిరెడ్డి, కుమారస్వామి, రాజేందర్, మహేందర్,పైడి, ఐలయ్య, కొమురయ్య, చాంద్‌పాషా ఉన్నారు. ప్రజావాణిలో ప్రజల నుంచి 49 ధరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కొన్ని దరఖాస్తులను అక్కడిక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం కోసం పంపించినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ములుగు కలెక్టరేట్ ఎదుట హమాలీల ధర్నా

ములుగురూరల్, జనవరి 6 : కలెక్టరేట్ ఎదుట సివిల్ సప్లయ్, జీసీసీ హమాలీ కార్మికులు సోమవారం ధర్నా చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ సమ్మె విషయంలో ప్రభుత్వం, జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధక్షుడు కేతపాక సుమన్, ప్రధాన కార్యదర్శి దానం భిక్షపతి, ఉపాధ్యక్షుడు పోదెం రమేశ్ పాల్గొన్నారు.

వీధి కుక్క దాడిలో 15మందికి గాయాలు

పలిమెల, జనవరి 6 : మండలకేంద్రంలో వీధి కుక్క దాడిలో సుమారు 15 మందితో పాటు మూడు గేదెలకు గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మండలకేంద్రంలోని ప్రధాన వీధుల్లో చిన్న, పెద్ద తేడా లేకుండా వెంబడించి కుక్క దాడి చేసినట్లు తెలిపారు. అనంతరం అంగడి (సంత) జరుగుతున్న సమయంలో జనంలోకి వెళ్లిన కుక్క సరుకులు అమ్ముడానికి, కొనుగోలు చేయాడానికి వచ్చిన వారిపై దాడి చేసి గాయపర్చింది. గాయపడిన వారిని స్థానికులు మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి పీహెచ్‌సీ తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో వందల సంఖ్యలో వీధి కుక్కలు ఉండటంతో ప్రతి యేటా ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రామప్పలో ప్రసాద్, సాస్కి పనులను త్వరగా పూర్తి చేయాలి
- కోటగుళ్లు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్

వెంకటాపూర్/గణపురం/ తాడ్వాయి, జనవరి 6 : పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పురావస్తు శాఖ డైరెక్టర్ స్మితా సభర్వాల్ అధికారులకు సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలైన కోటగుళ్లు, గణప సముద్రం సరస్సు అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ప్రసాద్, సాస్కి పథకాల కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సోమవారం స్మితా సభర్వాల్ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప, తాడ్వాయి మండలంలోని బ్లాక్‌బెర్రీ ఐలాండ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్‌శర్మ ఆమెకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. రామప్ప ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామప్ప ఆలయం పరిధిలో జరుగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను కలెక్టర్ వివరించారు. అనంతరం ప్రసాద్ పథకంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్, పార్కింగ్, ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి రామప్ప హరిత కాటేజీలను పరిశీలించారు. అలాగే కోటగుళ్ల ఆలయ విశిష్టతను, భూముల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్మితా సభర్వాల్ మాట్లాడుతూ రామప్ప అభివృద్ధి కోసం గతేడాది ప్రసాద్ పథకంలో రూ. 60 కోట్లు, ఈ సంవత్సరం సాస్కి పథకం కింద రూ. 73 కోట్లు మంజూరయ్యాయన్నారు. వీటితో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలన్నారు. రామప్ప టెంపుల్ సౌండ్ అండ్ లైట్ షోపై అధికారులతో చర్చించడంతో పాటు కల్యాణ మండపం పనులను పరిశీలించారు. అలాగే కోటగుళ్లు, గణపసముద్రాన్ని సాస్కి పథకంలో చేర్చామని, అందుకు కేటాయించిన నిధులతో త్వరితగతిన పనులు చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. కోటగుళ్లు, గణపసముద్రం అభివృద్ధి కోసం తయారుచేసిన నమూనాలను అధికారులు ఆమెకు చూపించారు. అనంతరం అధికారులతో కలిసి గణపసముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టపై నిర్మించే రోడ్డు, కాటేజీలు, బోటింగ్ తోపాటు సాస్కి పథకంలో చేపట్టే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టూరిజం కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్, కేంద్ర పురావస్తు శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ హెచ్‌ఆర్ దేశాయి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రోహిణి, డీఏఈ కృష్ణ చైతన్య, ఏసీపీ నవీన్, రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ కే లక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్, ఏడీ మల్లునాయక్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, ఇరిగేషన్ డీఈ రవీందర్, ఆర్డీవో వెంకటేశ్, భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్‌గౌడ్, గణపురం తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



గణపురం: కోటగుళ్ల శిల్పాలను పరిశీలిస్తున్న స్మితా సభర్వాల్

కేసీఆర్‌ను కలిసిన సీనియర్ నాయకుడు మల్లారెడ్డి

ఏటూరునాగారం, జనవరి 6 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను స్థానిక సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్‌లో తాను 2001 నుంచి పనిచేస్తున్నట్లు కేసీఆర్‌కు వివరించారు. మనకు మంచి రోజులు వస్తాయి. కష్టపడండీ అంటూ కేసీఆర్ చెప్పారని మల్లారెడ్డి పేర్కొన్నారు.

453 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సీజ్

బాగిర్తిపేట రైస్ మిల్లులో టాస్క్‌ఫోర్స్, పోలీసుల దాడులు

రేగొండ, జనవరి 6 : మండలంలోని బాగిర్తిపేట దుర్గాభవాని ట్రేడర్స్ రైస్ మిల్‌పై టాస్క్ ఫోర్స్, పోలీసులు దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వచేసిన 453 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు లారీ, బొలెరోను సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేశారు. అధికారుల కథనం ప్రకారం.. వివిధ గ్రామాల్లోని రేషన్ డీలర్ల వద